క్లుప్తంగా

ప్రైవేట్ స్కూల్ ఎదుట ధర్నా

నర్సంపేట : పట్టణంలోని ఓ ప్రైవేట్ స్కూల్ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మారుస్తున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

సొసైటీ మాజీ చైర్మన్ మృతి



ఖానాపురం : మండల కేంద్రానికి చెందిన సొసైటీ మాజీ చైర్మన్ చదలవాడ బాబురావు (78) అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించి శుక్రవారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాబురావు కుటుంబాన్ని ఎమ్మెల్యే, ఎంపీపీ పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట రైతుబంధు సమితి కన్వీనర్ వెంకట్‌రెడ్డి, నాయకులు రెడ్డి నాగార్జున్‌రెడ్డి, వేజెళ్ల కిషన్‌రావు, రామ్మోహన్‌రావు, సునీత, బాలరాజు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

చెన్నారావుపేట : మండలంలోని ఎల్లాయగూడెం శివారులోని మాధవనగర్ కాలనీకి చెందిన కారు స్వామి ఇటీవల మృతి చెందగా అతడి కుటుంబాన్ని జెడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న పరామర్శించారు. అనంతరం రూ.5 వేలు సాయం అందించారు. తొలుత స్వామి చిత్రపటానికి నివాళులర్పించారు.

ఆర్థికసాయం

గ్రామానికి చెందిన టేకుల స్వామి అనారోగ్యంతో బాధపడుతుండగా అతనికి జెడ్పీ ఫ్లోర్ లీడర్ స్వప్న రూ.3 వేలు సాయం అందించారు. అతని ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. జెడ్పీ ఫ్లోర్‌లీడర్ స్వప్న వెంట జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ రఫీ, మాజీ జెడ్పీటీసీ జున్నూతుల రాంరెడ్డి, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సాదు నర్సింగరావు, సర్పంచ్ మంద జయ జనార్దన్, ఉపసర్పంచ్ కందికొండ విజయ్‌కుమార్, ఎదురబోయిన సాంబయ్య, కందకట్ల రాజారాం, యాకయ్య తదితరులున్నారు.

నివాళి


నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని నాగుర్లపల్లికి చెందిన ఎంసీపీఐ(యూ) సీనియర్ నాయకుడు, సొసైటీ మాజీ డైరెక్టర్ తనుగుల బక్కన్న మృతి చెందగా అతడి మృతదేహానికి రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగాల రాగసుధ పూలమాల వేసి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. బక్కన్న మృతి ఆ పార్టీకి తీరని లోటని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొత్తకొండ రాజమౌళి, కౌట్టి సదానందం, అనుమాల రమేశ్, చంద్రమౌళి, నర్సింహస్వామి, శ్రీనివాస్, సాంబయ్య, కందికొండ సాంబయ్య, దానం రాజయ్య, ఆకుల రాజేందర్, నాతి చిన్న కట్టయ్య, గాదగోని బాబు, గుర్రం రవి, వక్కల రాజమౌళి, దండు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రా బీసీ కులాలను తెలంగాణలో చేర్చొద్దు



నర్సంపేట : ఆంధ్రా ప్రాంతానికి చెందిన 27 బీసీ కులాలను తెలంగాణలో చేర్చొద్దని బీసీ 'ఏ' కులాల హక్కుల పరిరక్షణ సమితి నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు సాంబరాజు మల్లేశం, ప్రధాన కార్యదర్శి బయ్య నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ బయ్య సాంబమూర్తి, రాష్ట్ర బాధ్యుడు డాక్టర్ ఎం.సాంబయ్య నేతృత్వంలోని బృందం బీసీ కమిషన్ చైర్మన్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేసింది. అనంతరం మల్లేశం, నారాయణ మీడియాతో మాట్లాడారు. ఆంధ్ర కులాలను బీసీ జాబితాలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ అభ్యంతరాలను కమిషన్‌కు తెలియజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు జీజుల సాగర్, చింతల టార్జాన్, బయ్య వీరస్వామి, గుంటి శ్రీనివాస్, నూతన్‌కుమార్, మేదరబోయిన రామ్‌కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

వనభోజనాలు.. పెద్దమ్మతల్లికి మొక్కులు



రాయపర్తి : మండలంలోని గన్నారం గ్రామ ప్రజలు శుక్రవారం కుటుంబ సమేతంగా వనభోజనాలకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్దమ్మ తల్లికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలకు బాగా పండాలని కోరుకున్నారు. గ్రామంలో సందడి నెలకొంది.

రహదారికి మోక్షమెప్పుడో..?

- గుంతలమయంగా మారిన నర్సంపేట–నల్లబెల్లి రోడ్డు

నర్సంపేట రూరల్ : నర్సంపేట–నల్లబెల్లి ప్రధాన రహదారికి మోక్షమెప్పుడో..? అంటూ ప్రజలు ఆందోళనకు గురౌతున్నారు. ఆ రోడ్డు గుంతలమయమైనా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సదరు రోడ్డు మీద ప్రయాణించాలంటే వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. నర్సంపేట మండలంలోని నాగుర్లపల్లి, మాధన్నపేట, దాసరిపల్లి క్రాస్‌రోడ్డు, బానోజీపేట క్రాస్ రోడ్డు, భాంజీపేట, చంద్రయ్యపల్లి, నల్లబెల్లి రహదారి పూర్తిగా గుంతలమయమైంది. నల్లబెల్లి మండలం వరకు ఇటీవల రోడ్డు వేశారు. కాగా నర్సంపేట మండలంలో రోడ్డు వేయకపోవడంతో గుంతలమయంగా మారింది. రాత్రివేళల్లో ఈ దారి మీదుగా వెళ్తున్న పలువురు ప్రమాదాల బారిన పడిన ఘటనలున్నాయి. తక్షణమే ప్రభుత్వం, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించి నూతన రోడ్డు వేయించి సమస్యను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే మాధన్నపేట కాల్వకు సంబంధించిన లోలెవల్ బ్రిడ్జి ప్రమాదకరంగా మారిన క్రమంలో ఆ రోడ్డుకు రెండు వైపుల గుంతలుపడ్డాయని జనం వాపోతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు భయాందోళనకు గురౌతున్నారు. లోలెవల్ కాజేవేను తొలగించి నూతన కాజ్‌వే నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.



రోడ్డుపై ఉన్న గుంత

పౌరహక్కులపై అవగాహన అవసరం



నెక్కొండ : మాట్లాడుతున్న శ్రీనివాస్



ఖానాపురం : మాట్లాడుతున్న డీటీ సృజన్

నెక్కొండ: ప్రతిఒక్కరూ పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఏపీఎం శ్రీనివాస్ కోరారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా పెద్దకొర్పోలు గ్రామంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పౌరులందరికీ జీవించే, ఇతర హక్కులు ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎస్సీ, ఎస్టీలు, ఇతర సామాజికవర్గాలకు చెందిన పేదలు వినియోగించుకోవాలని సూచించారు. అత్యాచారాల నిర్మూలన, ఇతర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సమావేశంలో సర్పంచ్ మహ్మద్ మైబూబ్ పాషా, ఆర్ఐ నరేందర్, దళిత సంఘాల నాయకులు మాంకాల యాదగిరి, ఈదునూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని కొడ్తిమాటుతండాలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సృజన్‌కుమార్ మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని దళితవాడల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో సర్పంచ్ సుమన్, ఆర్ఐ సత్యనారాయణ, హెచ్‌డబ్ల్యూఓ శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాధవి పాల్గొన్నారు.

బీజేపీకి రాజీనామా.. బీఆర్ఎస్‌లో చేరిక



నర్సంపేట : దుగ్గొండి మాజీ వైస్ ఎంపీపీ కొక్కుల విజయ మొగిలి బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు తన క్యాంప్ కార్యాలయంలో విజయ మొగిలికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచ్‌లు, క్లస్టర్ బాధ్యులు, గ్రామ కమిటీల అధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మంపేట వాసికి డాక్టరేట్



దుగ్గొండి : మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన ఆళ్ల రవికుమార్ గణిత శాస్త్ర విభాగంలో డాక్టరేట్ సాధించారు. ఈ మేరకు ఆయనకు కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి డాక్టరేట్‌ను శుక్రవారం ప్రకటించారు. 'సమ్ ప్రాబ్లమ్స్ ఆఫ్ వేవ్ ప్రాపిగేషన్ ఇన్ మైక్రో ఎలాస్టిక్ సాలిడ్స్' అంశంపై కేయు గణిత విభాగాధిపతి ప్రొఫెసర్ సోమయ్య పర్యవేక్షణలో రవికుమార్ పరిశోధన పూర్తి చేశారు. రవికుమార్ ప్రస్తుతం శాతవాహన యూనివర్సిటీలో గణిత విభాగంలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. రవికుమార్‌కు తిమ్మంపేట సర్పంచ్ మోడెం విద్యాసాగర్, గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

నివేశన స్థలాలకు దరఖాస్తు చేసుకోండి

వర్ధన్నపేట : నివేశన స్థలాల కోసం అర్హులైన పేదల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు తహసీల్దార్ రవిచంద్రారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని సర్వే నంబరు 178, 179, 185, 186, 188ల్లోని 2.27 ఎకరాల భూమిని భూసేకరణ ద్వారా ప్రభుత్వం గతంలో కొనుగోలు చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 75 గజాల చొప్పున ప్లాట్లు చేసినట్టు వివరించారు. ఈ క్రమంలో పేదలు ఈనెల 3 నుంచి 5 నాటి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు అందజేయాలని కోరారు. దరఖాస్తుదార్లు స్థానికుడై, దారిద్ర రేఖకు దిగువన ఉండి, ఇల్లు లేని, ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలని స్పష్టం చేశారు., నమూనా ఫారంలో అన్ని వివరాలు రాసి సంతకం చేసి ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు ప్రతులను జతపర్చి తహసీల్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందజేయాలని సూచించారు.



చెన్నారంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న సర్పంచ్

చెన్నారంలో..

మండలంలోని చెన్నారం గ్రామంలో నివేశన స్థలాల కోసం పేదల నుంచి సర్పంచ్ పోనుగోటి భాస్కర్‌రావు దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామంలో 8 ఎకరాల నివేశన స్థలం ఉండగా టీడీపీ హయాంలో కేటాయించగా అవి పెండింగ్‌లో ఉన్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే రమేశ్ ఆదేశాల మేరకు అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు తెలిపారు. పేదలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఘనంగా డాక్టర్స్ డే



నర్సంపేట : జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని అక్షర ద స్కూల్‌లో శుక్రవారం డాక్టర్స్ డే ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు డాక్టర్ల వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఆరోగ్య పరిరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రోగులకు సేవ చేయడంలోనే డాక్టర్లకు సంతృప్తి ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, విద్యాసంస్థల సెక్రటరీ డాక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ వనజ, బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పి.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, సీఏఓ సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రాయపర్తి : మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ కోరారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహనాయక్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన గ్రామ కమిటీల ఇన్‌చార్జ్‌ల సమావేశంలో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి, ఇతర అంశాలపై సమీక్షించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు నర్సింహాచార్యులు, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, నాయకులు వనజారాణి, నయీమ్, గబ్బెట బాబు, ఉండాటి సతీశ్, సారంగం, తాళ్లపెల్లి సంతోశ్‌గౌడ్, ఉస్మాన్, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, నాగపురి రాంబాబు, జాజునాయక్, చెవ్వ కాశీనాథం, సంకినేని ఎల్లస్వామి, బండి కుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

రోడ్డు ఆక్రమణదారులపై చర్య తీసుకోవాలి



నల్లబెల్లి : మండలంలోని రుద్రగూడెంలోని జాతీయ రహదారి నుంచి ఎర్రకుంట మీదుగా మామిండ్లవీరయ్యపల్లికి వెళ్లే లింక్ రోడ్డును ఆక్రమించిన వారిపై చర్య తీసుకోవాలని రుద్రగూడెం గ్రామానికి చెందిన రైతు మాసంపల్లి శంకర్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. ఆక్రమణకు గురైన ఆ రోడ్డును రైతులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శంకర్‌రావు మీడియాతో మాట్లాడారు. వ్యవసాయ భూములను అనుసంధానం చేస్తూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన లింక్ రోడ్డును సమీప రైతులు ఆక్రమించుకోవడం సరికాదన్నారు. లింక్ రోడ్డు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను పలుమార్లు కోరినా పట్టించుకో లేదన్నారు. ఇకనైనా ఆక్రమణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుని లింక్ రోడ్డును రక్షించాలని కోరారు. కార్యక్రమంలో రైతులు గంగారపు లింగయ్య పాల్గొన్నారు.

అనుమతి లేకుండా ప్రైవేట్ పాఠశాల నిర్వహణ

వర్ధన్నపేట : ప్రభుత్వ అనుమతి లేకుండానే మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ పాఠశాలను శ్రీచైతన్య విద్యాసంస్థల పేరుతో నడిపిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గతంలో అక్కడ ఉన్న అరబిందో హైస్కూల్ భవనంలోనే సదరు పాఠశాలను కొనసాగిస్తున్నారని పేర్కొంటున్నారు. నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు బుక్స్, స్టేషనరీ తదితర సామగ్రిని పాఠశాలలోనే కొనాలని యాజమాన్యం చెబుతోందని అంటున్నారు. మొబైల్ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోవాలని రూ.1500 అదనంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు శ్రీచైతన్య పేరుతో ఇస్తారా లేక అరబిందో పాఠశాల పేరుతో ఇస్తారా..? అని ప్రశ్నిస్తున్నారు. దీనిపై జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి విచారణ చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంఈఓ నోముల రంగయ్యను వివరణ కోరగా ఆ భవనం అరబిందో స్కూల్ పేరుమీదే ఉందన్నారు. శ్రీ చైతన్య పాఠశాలకు అనుమతి లేదని తెలిపారు.

'దళితబంధు' దరఖాస్తులు ఆన్‌లైన్‌లో స్వీకరించాలి

వర్ధన్నపేట : దళితబంధు పథకం కోసం అర్హుల నుంచి ఆన్‌లైన్ ద్వారానే దరఖాస్తులు స్వీకరించాలని అఖిలపక్ష నాయకుడు, కాంగ్రెస్ అనుబంధ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈరెల్లి శ్రీనివాస్, ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ వినయ్‌రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వెంకటయ్య, శ్రీనివాస్, కుమార్ మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత దళితబంధు పథకం దరఖాస్తులను దళితుల నుంచి ఆన్‌లైన్‌లో లేదా కలెక్టర్ల ద్వారా స్వీకరించడానికి విధి విధానాలను పొందుపర్చాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చాడ కరుణాకర్, బొంకూరి ఆరోగ్యం తదితరులు పాల్గొన్నారు.




డీటీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

- నర్సంపేట ఆర్డీఓ శ్రీనివాసులు

నర్సంపేట రూరల్: అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆర్డీఓ శ్రీనివాసులు కోరారు. మండలంలోని లక్నెపల్లి గ్రామ శివారులోని బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన అవగాహనా సదస్సులో సందర్భంగా ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అక్టోబర్ 1 నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందని చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. తహసీల్దార్ రామ్మూర్తి, పరిశ్రమల శాఖ జీఎం నర్సింహమూర్తి, బిట్స్ కళాశాల చైర్మన్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ప్రిన్సిపాల్ హరిహరన్, విభాగాధిపతి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పాడి పశువులకు టీకాలు



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

సంగెం : ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంలో భాగంగా మండలంలోని తీగరాజుపల్లిలో మామునూరు వెటర్నరీ పాలిటెక్నిక్ విద్యార్థులు శుక్రవారం పాడి పశువులకు గర్భకోశ, గొంతువాపు వ్యాధుల నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ పల్లె రాజు మాట్లాడారు. వ్యాధులు సోకిన తర్వాత చికిత్స చేయించే కంటే వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టడం మేలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కళావతి, సర్పంచ్ కర్జుగుత్త రమ గోపాల్, ఎంపీటీసీ రంగరాజు నర్సింహస్వామి, మాజీ ఎంపీపీ వీరాచారి, పర్వతగిరి పశు వైద్యాధికారి వి.నరేష్, తదితరులు పాల్గొన్నారు.

'రైతుబంధు' హోల్డ్.. రైతులకు ఇక్కట్లు

ఖానాపురం : మండలంలోని బుధరావుపేటలోని ఏపీజీవీ బ్యాంకు అధికారులు రైతుల బ్యాంకు ఖాతాలో జమ అయిన రైతుబంధు నిధులను హోల్డ్‌లో పెడుతున్నారు. ఈ క్రమంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే రుణాలు బాకీ ఉన్నాయని అధికారులు అంటున్నారని రైతులు 'సాక్షి' ఎదుట వాపోయారు. మండలంలోని భద్రుతండా, ఇతర గ్రామాలకు చెందిన రైతులు రైతుబంధు నిధులు డ్రా చేసుకునేందుకు బ్యాంకు చుట్టూ తిరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతుబంధు డబ్బులు డ్రా చేసుకునే సదుపాయం కల్పించాలని రైతులు అశోక్, ఉపేందర్, రాజు, పద్మ, తదితరులు కోరుతున్నారు. ఈ విషయమై బ్యాంక్ మేనేజర్‌ను సంప్రదించగా 'రైతుబంధు' డబ్బులు ఆపలేదన్నారు. ఇతర డబ్బులు ఖాతాలో జమ అయితే ఆపుతారని తెలిపారు.



బ్యాంకులో బారులుదీరిన రైతులు

కేసీఆర్ ప్రభుత్వ పతనం షురూ

- మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

చెన్నారావుపేట : సీఎం కేసీఆర్ ప్రభుత్వ పతనం షురువైందని ఏసీసీసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో గురువారం రాత్రి నిర్వహించిన 'హాత్‌సే హాత్ జోడో' యాత్రకు ప్రజలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని చెప్పారు. 2014 ఎన్నికల్లో బీజేపీ హామీ ఇచ్చిన ఏటా 2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో వచ్చిన ఉపాధి హామీ చట్టం కిందే పంచాయతీల్లో పనులు జరుగుతున్నాయని తెలిపారు. రేషన్ షాపుల్లో 9 రకాల నిత్యావసర సరుకులు అందించిన ఘనత కాంగ్రెస్ సొంతమన్నారు. మోసపూరిత మాటలతో పాలన సాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకుడు పాలాయి శ్రీనివాస్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి, వేముల సాంబయ్య, మంద యాకయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు జయరాజ్, మంచాల సదయ్య, సిద్దన రమేశ్, తప్పెట రమేశ్, కిరణ్, అమీరొద్దీన్, మంద నరేశ్, విజయ్, రాజు, దాసయ్య, నవీన్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న మాధవరెడ్డి

టెక్స్‌టైల్ పార్కులో అవకాశాలు కల్పించాలి

నర్సంపేట : మేరు కులస్తులకు టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని మేరు సంఘం వరంగల్ జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి, జిల్లా అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ పెండ్యాల హరిప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలోని ఆ సంఘ భవన్‌లో ఇటీవల కొత్తగా ఎన్నికైన మేరు సంఘం పట్టణ, మండల అధ్యక్ష, కార్యదర్శులతో జిల్లా కన్వీనర్ తాళ్ల సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడారు. మేరు కులస్తులు టైలరింగ్ చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. టైలరింగ్‌లో సరైన ఆదాయం లభించక పేదరికంలో మగ్గిపోతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో గార్మెంట్ తయారీ పరిశ్రమలు నెలకొల్పేందుకు మేరు కుల వృత్తిదారులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మేరు సంఘం హన్మకొండ, ములుగు జిల్లాల ఎన్నికల ఇన్‌చార్జ్‌లు కర్నె రవీందర్, గూడూరు బాలాజీ, నర్సంపేట కమిటీ నాయకులు గట్ల రఘుపతి, గట్ల నాగేశ్వర్, కర్నె సాంబయ్య, కొండ వెంకన్న, గట్ల రేణుక, వోడపల్లి స్రవంతి, గంగపురం వనజ, గట్ల మాధవి, రామగిరి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



పట్టణ అధ్యక్షుడిని సత్కరిస్తున్న నాయకులు

మాదన్నపేట చెరువు నీరు విడుదల

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని మాదన్నపేట చెరువు పెద్ద కాలువ తూము నుంచి సర్పంచ్ చంద్రమౌళి, ఏఈ నితిన్ నీటిని శుక్రవారం విడుదల చేశారు. తొలుత చెరువు కట్టపై మైసమ్మ వద్ద, పెద్ద తూము వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రమౌళి, ఏఈ నితిన్ మాట్లాడారు. చెరువులో నీరు సమృద్ధిగా ఉండడంతో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జిల్లా అధికారుల ఆదేశాలతో నెల రోజుల ముందే నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. రైతులు నీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందస్తుగా నార్లు పోసుకోని నాట్లు వేసుకోవాలని సూచించారు. నెల రోజుల పంట వెనక్కి పోవడంతో పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాల బారిన పడి రైతులు నష్టపోతున్నారని చెప్పారు. ఈ క్రమంలోనే నష్ట నివారణ కోసం ఈ ఏడాది పంటలను నెల రోజులు ముందుకు తీసుకొచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



నీటిని విడుదల చేస్తున్న సర్పంచ్ చంద్రమౌళి

మహిళల భాగస్వామ్యంతో అభివృద్ధి

వర్ధన్నపేట : మహిళల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్టు కడారిగూడెం సర్పంచ్ మంద సతీశ్ తెలిపారు. మండలంలోని ఆ గ్రామంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛ సర్వేక్షణ్–2023 ఓడీఎఫ్ ప్లస్‌పై శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. 2023లో ఓడీఎ ప్లస్ గ్రామంగా ఎంపికైందని చెప్పారు. స్వచ్ఛ సర్వేక్షన్–2023 ఓడీఎఫ్ ప్లస్‌లో అత్యుత్తమ గ్రామంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని కోరారు. ఎంపీఓ ధనలక్ష్మి మాట్లాడుతూ ఓడీఎఫ్ ప్లస్‌లో పాటించాల్సిన నియమాలను వివరించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. సదస్సులో ఏపీఓ నాగేశ్వర్‌రావు, సీసీ గోలి కొమురయ్య, పంచాయతీ కార్యదర్శులు ఇనుగాల రాజు, రమేశ్, రామారావు, సురేశ్, వీఓ అధ్యక్ష కార్యదర్శులు రజిత, వెంకటలక్ష్మి, కంసమ్మ, వీఓఏ హైమ, ఈజీఎస్ ఎఫ్ఏ సంధ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ సతీశ్

3న వేడుకలు

వర్ధన్నపేట : స్థానిక సద్గురు శ్రీసాయి బాబా సృష్టి ప్రఖ్యాత యోగ నిలయంలో ఈనెల 3న గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించనున్నట్టు శ్రీసాయి సేవాదళ్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.